వచ్చే నెల 25 నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు

-1,75,271 మంది విద్యార్థులకు 442 పరీక్ష కేంద్రాలు

-30 నిముషాల ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

-అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

-పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపుల మూసివేత

:అదనపు కలెక్టర్ జితేందర్‌రెడ్డి

ఇంటర్మీడియట్ పరీక్షలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ జితేందర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో మౌళిక వసతులు సమకూర్చి, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే నియమించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని అయన తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వచ్చే నెల 25వ తేది నుంచి మార్చి 18వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ముందస్తు సమన్వయ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదికారి ఈ.వెంకటాచారితో కలిసి అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల 25వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి 30 నిముషాల ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రెండు సెషన్లలో ఉదయం 9.00 గంటల నుంచి 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 81,898 మంది విద్యార్థులు అలాగే ద్వితీయ సంవత్సరంలో 93,373 మంది విద్యార్థులు మొత్తం 1,75,271 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను 217 పరీక్ష కేంద్రాలు, అలాగే ప్రాక్టికల్స్ పరీక్షలకు 225 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రశ్నాపత్రాల తరలింపులో పోలీసులు అత్యంత బాధ్యత, భద్రత తీసుకోవాలని సూచించారు. పరీక్షలు సమయంలో నిరంతర విద్యుత్, త్రాగు నీరు, అలాగే మెడికల్ శిబిరాలు, శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాల రూట్స్ లలో ఆర్టీసీ అధికారులు బస్సులు నడిచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటుతో పాటు పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఒడ్డెన్న, డిఎస్పి యాకూబ్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, డిఇఓ రోహిణి, విద్యుత్, విద్యాశాఖ, మెడికల్, ఆర్టీసీ, పోస్టల్, పోలీస్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం

-కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమిషనర్‌కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిరక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్యపై పదేపదే రాకుండా హెచ్ఓడిలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 విన్నపాలు ,ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని 12 జోన్లలో మొత్తం 168 అర్జీలు వచ్చాయి. అందులో శంషాబాద్ జోన్ వ్యాప్తంగా 53, మల్కాజ్గిరి జోన్ ఆఫీస్‌లో 32, కుత్బుల్లాపూర్ జోన్ ఆఫీస్‌లో 23, కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో 17, శేరిలింగంపల్లి జోన్ఆఫీస్‌లో 11, ఎల్బీనగర్ జోన్ ఆఫీస్‌లో 8, రాజేంద్రనగర్ జోన్ ఆఫీస్‌లో 7, సికింద్రాబాద్ జోన్ ఆఫీస్‌లో 6, గోల్కొండ జోన్ ఆఫీస్‌లో 5, ఉప్పల్ జోన్ ఆఫీస్‌లో 4, చార్మినార్ జోన్ ఆఫీస్‌లో 2 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్‌లు రఘుప్రసాద్, సత్యనారాయణ, వేణుగోపాల్, అలివేలు మంగతాయారు, పంకజ, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సిసిపి శ్రీనివాస్, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ రజినీకాంత్‌రెడ్డి, జాయింట్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, అడిషనల్ సిసిపి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందించాలి

-వాట్సాప్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

-పాఠశాలలు, కళాశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం ఉండాలి

-అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

బాదితుల ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త

ప్రజల నుండి ప్రజావాణిలో అందచేసిన అర్జీలపై జిల్లా అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) జితేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారితో కలిసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసి, దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని , ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు, అలాగే దివ్యాంగులు, వయోవృద్ధుల వాట్సాప్ నెంబరు ద్వారా వచ్చే వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అవరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు, ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ దరఖాస్తుల పురోగతిపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించి అట్టి వివరాలను సంబంధిత వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో నియమించిన ప్రత్యేక అధికారులు పాఠశాలలు, కళాశాలలు అలాగే వసతి గృహాలు నిరంతరం పర్యటించి పాఠశాలల్లో విద్యా బోధన విధానాన్ని పరిశీలించి, గ్రేడింగ్ విధానం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా ప్రత్యేక కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రజావాణిలో ఇందిరమ్మ ఇండ్లకు 291, పెన్షన్లు 33, రెవెన్యూ 22, ఇతర శాఖలు 20, కలిపి మొత్తం 366 అర్జీలు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలు హైద్రాబాద్, సికింద్రాబాద్ రామకృష్ణ, సాయిరాం, గృహ నిర్మాణ శాఖ పిడి అశోక్ చక్రవర్తి, సిపిఓ డాక్టర్ సురేందర్, లా ఆఫీసర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటి, దివ్యాంగ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ జ్యోతి , డిఇఓ రోహిణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు. కోటాజి, ఇలియాస్ అహ్మద్, జిల్లా పరిశ్రమల శాఖ జియం పవన్ కుమార్, కలెక్టరేట్ ఇంచార్జ్ ఎ.ఓ విజయలక్ష్మీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఘాన్సీబజార్‌లో చెడి పోయిన రహదారులు..ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

చార్మినార్, జనవరి 19 ప్రభాతవార్త : పాతబస్తీ ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో రహదారులుచెడి పోయి గుంతలు మయంగా మారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. శిధి లావస్థకు చేరుకున్న రోడ్లపై ప్రజలు నడిచి వెళ్లె సమయంలో నానా అవస్థలు పడుతున్నారు. డివిజన్ పరిధిలోని కోకరివాడి, షక్కర్‌కోట, ఝూలా బస్తీలలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానిక ప్రజలు భయ పడుతున్నారు. హైకోర్టు రహదారి నుంచి ఘాన్సీ బజార్ వైదిక వచనాలయంకు చేరుకునేరహదారి పూర్తిగా గుంతలు మయంగా మారింది. రహదారిలో ఉన్న గుంతలలో వాహనాలు అదుపు తప్పి జారి పడుతున్నాయి. ఆనంద గల్లీ, కోకరివాడి, షక్కర్‌కోట, చేలాపుర బస్తీలలో కూడ రోడ్లు శిధిలావస్థకు చేరుకున్నాయి. రాత్రి వేళల్లో ప్రజలు నడిచి వెళ్లె సమయంలో నానా అవస్థలు పడుతున్నారు. ఘాన్సీ బజార్ డివిజన్ పరిధి ఆనందగల్లీలోని డ్రైనేజీ మూత కప్పు విరిగి పోయి ఆరు నెలలు కావస్తున్న ఇంత వరకు మరమ్మతులు చేయలేదనిస్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో రహదారి మీదుగా ప్రయాణం చేస్తున్న వాహనదారులు అదుపు తప్పి డ్రైనేజీలో జారి పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు డ్రైనేజీలో పడి పోయే అవకాశం ఉంది. బల్దియా అధికారులకు డ్రైనేజీ మూత కప్పును ఏర్పాటు చేయాలని పలు మార్లు వినతి చేసినప్పటికి ఎటువంటి ఫలితం లేకపోయింది. వస్త్రాలు, బంగారం, వెండి ఆభరణాల విక్రయాలకు ప్రసిద్ధి గాంచిన ఘాన్సీ బజార్ డివిజన్‌లో ప్రతీ రోజు వందలాది కోట్ల వ్యాపారాలు జరుగుతాయి. ప్రజలు గత్యంతరం లేక చెడి పోయిన రహదారులపై ప్రయాణం చేస్తున్నారు. డివిజన్‌కు చెందిన ప్రజలు సక్రమంగా పన్నులు చెల్లిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని స్థానికులు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఘాన్సీ బజార్ డివిజన్‌లో చెడి పోయిన రహదారులకు మరమ్మతులు చేయాలని, ఆనందగల్లీలో డ్రైనేజీ మూత కప్పు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘాన్సీ బజార్‌లో చెడిపోయిన రహదారులు

కోకరివాడిలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్న దృశ్యం

కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్‌లో విలీనం చేయడమే తమ లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీగణేష్

-నేటి నుంచి కార్కానలో ఎమ్మెల్యే రిలే నిరాహార దీక్ష

కంటోన్మెంట్, జనవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డుకు 11 సంవత్సరాల నుంచి ఎన్నికలు నిర్వహించకుండా ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, బోర్డు అభివృద్ధికి నిరోధకంగా మారిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేటి నుంచి కార్కానలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్ష చేపడుతున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రిలే నిరాహారదీక్ష గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్‌లో విలీనం చేసేంత వరకు తమ పోరాటం అగదన్నారు. అవసరమైతే ఢిల్లీస్థాయిలో కూడా పోరాటం చేస్తామన్నారు. కంటోన్మెంట్ ప్రజల కష్టాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి కంటోన్మెంట్ బోర్డును విలీనం చేసేంత వరకు పోరాడుతామన్నారు. నా జీవితం కంటోన్మెంట్ ప్రజల అభ్యున్నతికి అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్, కాంగ్రెస్ నాయకులు బద్రి యాదవ్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, ముప్పిడి మధుకర్, పెద్దాల నర్సింహ్మ, బల్వంత్ రెడ్డి, మారుతీ గౌడ్, గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పికెట్‌లో రిలే నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

క్షేత్ర పశువైద్యులకి శస్త్ర చికిత్సలపై శిక్షణ

అత్తాపూర్ జనవరి19, ప్రభాతవార్త : పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, తెలంగాణ వెటర్నరీ కౌన్సిల్ సహాయంతో "క్షేత్ర పశు వైద్యులకి ప్రాథమిక వెటర్నరీ కంటి పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వెటర్నరీ సర్జరీ మరియు రేడియాలజీ విభాగం రాజేంద్రనగర్‌లోని పశువైద్య కళాశాలలో నిర్వహించారు. ఉపకులపతి ఎం. జ్ఞాన ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చెసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ...కంటి సంబంధిత రోగాల నిర్ధారణ మరియు శస్త్ర చికిత్సల విషయంలో క్షేత్ర పశువైద్యుల నైపుణ్యాలను మెరుగుపరచడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. అదే విధంగా మనుషులలో ఉపయోగించే అత్యాధునిక వ్యాధి నిర్ధారణ పరికరాలు పశురంగంలో వాటి యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. జంతు సంక్షేమ మరియు ఉత్పాదకతను పెంపొందించడానికి వ్యాధి నిర్ధారణ మరియు సమయానుకూల చికిత్స ఎంత అవసరమో ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్ చంద్ర ప్రసంగిస్తూ ..కంటికి సంబంధించిన వ్యాధి నిర్ధారణ మరియు శస్త్ర చికిత్సలు అనునవి ఎంతో క్లిష్టమని వీటిని క్షేత్రస్థాయిలో నిర్వహించడం మరింత కష్టమని తెలియజేస్తూ క్షేత్ర పశువైద్యులు ఈ రంగంలో తమ నైపుణ్యాన్ని ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మరింత మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ ఎం. ఉదయ్ కుమార్ ప్రసంగిస్తూ "సర్వేంద్రియానం నయనం ప్రధానం" అన్న విధంగా కంటికి సంబంధించిన వ్యాధి నిర్ధారణ మరియు శస్త్ర చికిత్సల గూర్చి తెలుసుకోవడానికి కలిగిన ఈ అవకాశాన్ని క్షేత్ర పశు వైద్యులు సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతుల ప్రయోజనార్థం సమర్థవంతంగా ఈ నైపుణ్యాన్ని ఉపయోగిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డి. మాధురి పశువైద్య కళాశాల, రాజేంద్రనగర్ అధ్యక్షత వహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని అవకాశాన్ని క్షేత్ర పశువైద్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం కంటి సంబంధిత ప్రాథమిక పరీక్షలు వ్యాధి నిర్ధారణ మరియు క్షేత్రస్థాయికి అనువైన శస్త్ర చికిత్సలపై ప్రాయోగిక అవగాహన అందించేందుకు రూపొందించబడినదని శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త ప్రొఫెసర్ రాధాకృష్ణ తెలిపారు.

హైదరాబాద్‌లో 54 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:

నగర పోలీసు విభాగంలో పని చేస్తున్న 54 మంది ఇన్‌స్పెక్ట ర్లను బదిలీ చేస్తూ కొత్వాల్ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో శాంతి భద్రతలతో పాటు ట్రా ఫిక్, సిసిఎస్, ఎస్‌బి సహా ఇతర విభాగాలకు చెందిన వారు వున్నారు. వీరిలో కొందరు కొత్త అధికారు లకు శాంతి భద్రతల విభాగంలో నియమించగా మరికొందరు సీనియర్లను లూప్‌లైన్లకు పరిమితం చేశారు. సజ్జన్నార్ సిటీ కొ త్వాల్‌గా నియామకం అయిన తరువాత క్షేత్రస్థాయిలో వరుసగా మార్పులు చేర్పులు జరుతుం డడం తెలిసిందే. ఇందులో మొదటగా కీలకమైన టాస్ 2 ప్రక్షాళణ జరగగా ఆ తరువాత శాంతి భద్రతలు, ట్రాఫిక్ విభాగంపై ఆయన కొరడా జుళిపించారు. ఈ విభాగాలలో అవినీతిపరులుగా ముద్రపడ్డ వారిని వరుసగా బదిలీ చేస్తుండగా కొందరిని సస్పెండ్ చేశారు.

చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోని దుకాణాదారులకు జరిమానా

నార్సింగి, జనవరి 19 ప్రభాతవార్త :

దుకాణాదారులకు చలానాలు వేస్తున్న నార్సింగి సర్కిల్ అధికారులు.

చెత్త డబ్బాలు ఏర్పాటు చేసు కోలేని పలువురు దుకాణదారులకు నార్సింగి సర్కిల్ అధికారులు రూ.20.వేల జరిమానాలు విధించారు. సోమవారం చెత్త డబ్బాల ఏర్పాటుపై స్పెష ల్ డ్రైవ్‌ను నిర్వహించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం నేతృత్వంలో సిబ్బంది పలు దుకాణాల వద్దకు వెళ్లి చెత్త డబ్బాలు ఉన్నాయా? లేవా? అని పరిశీలించారు. చాలా వరకు దుకాణదారులు డబ్బాలు ఏర్పాటు చేసుకోలేదు. గత వారం నుంచి చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ అధికారులు పత్రికల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. అయినా చాలా మంది దుకాణం దారులు పెడచెవిన పెట్టారు. ప్రజలు, దుకాణదారుల్లో మార్పు తీసుకు వచ్చేందుకు జరిమానాలు వేయాలని డిసి కృష్ణమోహన్‌రెడ్డి సూచించడంతో సోమవారం పట్టుబడ్డ వారందరి నుంచి రూ.వెయ్యి చొప్పున జరిమానాలు వసూలు చేశారు. ఇక నుంచైనా దుకా ణందారులంతా విధిగా తడి, పొడి చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని, తమ షాపుల నుంచి వెలుడే చెత్తను ఆ డబ్బాల్లోనే వేయాలని, లేని ఎడల చట్ట పరిధిలో భారీ ఎత్తున జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు. చెత్త డబ్బాల ఏర్పాటుతో పాటు నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను మాత్రమే వాడాలని సూచించారు. ప్రజలందరికి మేలు చేసే నిబంధనలు అందరం స్వచ్ఛందంగా పాటిద్దామని తెలిపారు.

రామాయణాన్ని సాక్షాత్కరించిన సుందరకాండ నృత్యరూపకం

రవీంద్రభారతి, జనవరి 19 ప్రభాతవార్త :

నృత్యోత్సవాన్ని ప్రారంభించిన మురళీధర్‌రావు, ఆనంద్‌శంకర్ జయంత్, సుధీర్‌రావు, దీపికారెడ్డి తదితర అతిథులు

రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సద్గురు శ్రీశివానంద నృత్యమాల సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రెండురోజులపాటు జరిగే ఉద్భావ జాతీయ నృత్యోత్సవంలో సోమవారం నృత్యమాల సంస్థ ప్రముఖ నాట్యగురు బొంపెల్లి సుధీర్‌రావు కు విద్యార్థులచే ప్రదర్శింపబడిన సుందరకాండ నృత్యరూపకం రామాయణాన్ని సాక్షాత్కరించి విచ్చేసిన అశేష సభికులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసింది. అనంతరం ప్రముఖ నాట్యగురువులు అనంద శంకర్ జయంత్, గీతా పద్మకుమార్, శోభానాయుడు శిష్యబృందాలచే ప్రదర్శిం పబడిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు, నాట్యగురువులు డా. ఆనందశంకర్ జయంత్, డా. దీపికారెడ్డి, బి.సుధీర్‌రావు తదితరులు జ్యోతిప్రకాసనంచేసి ఉద్భావ జాతీయ నృత్యోత్సవాన్ని ప్రారంభించి కళాకారులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

మద్యం మత్తులో గొడవ ..

యువకుడి దారుణ హత్య

చాంద్రాయణగుట్ట, జనవరి 19, ప్రభాతవార్త : మద్యం మత్తులో జరిగిన గొడవ ఒక యువకుడి దారుణ హత్యకు దారి తీసింది. ఛత్రినాక పోలీసుస్టేషన్ పరిధి లో ఆదివారం రాత్రి జరిగిన ఈసంఘ టన వివరాలు ఇన్‌స్పెక్టర్ కె.ఎన్. ప్రసా ద్ వర్మ తెలిపిన ప్రకారం...కర్ణాటక బాల్కికి చెందిను లింగాయత్, సతీష్ చాప్లే (35) శంషీర్‌గంజ్‌లో నివాసం ఉంటూ కొత్తపేటలోని బంగారు నగల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య, ఒక కుమారుడున్నాడు. భార్య ప్రస్తుతం గర్భవతి. ఆదివారం రాత్రి శంషీర్‌గంజ్ ప్రాంతంలోని ఒక మద్యం దుకాణం పర్మిట్ రూమ్‌లోకి జైచంద్ (40) అనే వ్యక్తి మద్యం సేవించటానికి వెళ్ళాడు. అదే సమయంలో సతీష్ చాప్లే సైతం మద్యం సేవించేందుకు పర్మిట్ రూమ్‌కు వచ్చాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహిం చిన జై చంద్ ఇంటికి వెళ్ళి కత్తి తెచ్చాడు. రోడ్డుపై ఉన్న సతీష్ చాప్లేతో జై చంద్, మరో వ్యక్తి గొడవ పడ్డారు. ఇంతలో జై చంద్ కత్తితో సతీష్ చాప్లే కడుపులో, గొంతుపై పొడిచాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సతీష్ చాప్లేను పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే అత డు అప్పటికే మరణించినట్లు ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న చార్మినార్ జోన్ అదనపు డిసిపి మహ్మద్ మజీద్, ఛత్రినాక ఏసీపీ సిహెచ్.చంద్రశేఖర్, ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కె.నాగేంద్ర ప్రసాద్ వర్మ, మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ శ్రీను సిబ్బందితో అక్కడికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. హత్యపై ఆరా తీశారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడు జై చంద్, మరో వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

కత్తితో సంచరిస్తున్న యువకుడికి జైలు

చాంద్రాయణగుట్ట, జనవరి 19, ప్రభాతవార్త : కత్తితో సంచరిస్తున్న ఒక యు వకుడికి కోర్టు రెండు రోజుల జైలుశిక్ష విధించింది. చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ గోపి కథనం ప్రకారం... చాంద్రాయణగుట్ట నివాసి, విద్యార్థి సయ్యద్ నదీమ్ (19) అనుమానాస్పదస్థితిలో కత్తితో సంచరిస్తున్నాడు. నేరం చేసేందు కు యత్నిస్తున్నాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా పదునైన కత్తి లభించింది. ఈ మేరకు నదీమ్‌పై పోలీ సులు ఈ పెట్టీ కేసు నమోదు చేసి నాంపల్లిలోని 9వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. కేసును విచారించిన కోర్టు సయ్యద్ నదీమ్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించారు. పోలీసులు అతనిని చంచల్ గూ డ జైలుకు తరలించారు. కేసును ఎస్సై జె. కిరణ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

అత్తాపూర్ జనవరి19, ప్రభాతవార్త:

చేపలు పట్టేందుకు వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం....హసన్‌నగర్‌కు చెందిన కిష్టానాయక్ (36) సోమవారం ఉదయం చేపలు పట్టేందుకు స్కూటీపై బయలుదేరాడు. ఆరాంఘర్ చౌరస్తా రాగానే వెనక నుంచి వస్తున్న లారీ స్కూటీని ఢికొట్టింది. దింతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సర్కిల్ కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా

డిమాండ్లను వింటున్న డిసి బోగేశ్వర్

అల్వాల్, జనవరి 19 ప్రభాతవార్త: ప్రజావాణి పనికి రాని వాణిగా మారిందంటూ బిజెపి సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసింది. సమస్యలు పరిష్కారంలో అధికార యంత్రాంగంలో చిత్తశుద్ధి లేదని నేతలు విమర్శించారు. సోమవారం ధర్నాకు దిగిన నేతలు, కార్యకర్తలు సర్కిల్ కార్యాలయంలోకి సిబ్బంది వెళ్ళకుండా అడ్డుకున్నారు. ధర్నా చేస్తున్న బిజెపి నేతలు వద్దకు డిసి బోగేశ్వర్ వచ్చి వారి నుంచి వినతి పత్రం స్వీకరించడంతో పాటుగా సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. ప్రజావాణిలో ఇస్తున్న సమస్యలకు సంబంధించి ఎటువంటి పరిష్కారాలు లభించడం లేదన్నారు. చెరువులలో గుర్రపు డెక్క పెరిగిన నేపద్యంలో దోమలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. మచ్చబొల్లారం డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు చిద్రంగా మారాయని తెలిపారు. సమస్యలు పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని డిసి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు మల్లిఖార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, దండుగుల వెంకటేష్, శేఖర్, క్రిష్ణా రెడ్డి, సుజాత,కరుణ శ్రీ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీ వాసులు వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న కానీ వాసులు

అల్వాల్, జనవరి 19 ప్రభాతవార్త: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు కాలనీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాధవి నగర్ కాలనీ సంక్షేమ సంఘానికి చెందిన ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిశారు. డ్రైనేజీ, రోడ్లు, కుక్కలు, దోమల బెడద, పార్కులు పరిరక్షణ తదితర సమస్యలుపై ఎమ్మెల్యేతో చర్చించారు. సమస్యలు అన్నింటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

బంజారాహిల్స్ ఇన్స్పెక్టర్‌గా సుహాసన్

-ఫిల్మ్‌నగర్ ఇన్స్పెక్టర్‌గా రమేష్

బంజారాహిల్స్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుహాసన్

జూబ్లీహిల్స్, జనవరి 19, ప్రభాతవార్త: నగర పోలీస్ శాఖలో తాజాగా బదిలీలు చోటుచేసుకున్నాయి. ఇందులో భాగంగా నగరంలో కీలకమైన బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లను అధికారులు బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న ఇన్స్పెక్టర్ సుహాసన్‌ను బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా నియమిస్తూ సిటీ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఆయన నల్గొండలో ఇన్స్పెక్టర్‌గా పనిచేశారు. అనంతరం డిప్యుటేషన్‌పై ఆర్టీసీలో ఉన్నారు. తాజా బదిలీల్లో భాగంగా ఇక్కడికి బదిలీ అయ్యారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గత రెండేళ్లుగా ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కెఎం రాఘవేంద్రను సైబర్ క్రైమ్స్ విభాగానికి బదిలీ చేశారు. అలాగే గతంలో జూబ్లీహిల్స్ డీఐగా పనిచేసిన ఎ. రమేష్, ప్రస్తుతం చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తాజా బదిలీల్లో భాగంగా ఆయనను ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా నియమించారు. ఇక్కడ ఇన్స్పెక్టర్‌గా ఉన్న సంతోషను సీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా పోలీసు ఉన్నతాధికారులు సూచించారు.

సొంత ఖర్చుతో కార్డులు అందించిన జూబ్లీహిల్స్ కార్పొరేటర్

భవన కార్మికులకు సంక్షేమ కార్డులు అందిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్.

జూబ్లీహిల్స్, జనవరి 19, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో భవన నిర్మాణ కార్మికులకు జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తన సొంత డబ్బులతో సంక్షేమ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేసేందుకు వీటిని అందించామన్నారు. భవన కార్మికులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్డులను అందించామన్నారు. మున్ముందు మరింత మందికి వీటినని అందించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, బస్తీ నేతలు పాల్గొన్నారు.

22న మాదిగ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు సత్కారం

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న యాదయ్యమాదిగ, మోహన్ తదితరులు

సైఫాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం 8వ ఆవిర్భావ సభ ఈ నెల 22వ తేదీ సాయంత్రం రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నామని, ఈ సభలో తమ సంఘం రూపొందించిన నూతన సంవత్సరం 'మాదిగ డైరీ-2026' ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని సంఘం నాయకులు తెలిపారు. అలాగే ఈ సభలో మాదిగ, ఉప కులాల సర్పంచ్‌లను ఘనంగా సత్కరిస్తున్నామని వారు చెప్పారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు గడ్డ యాదయ్యమాదిగ, పిసిసి రాష్ట్ర కన్వీనర్ హెచ్.ఆర్.మోహన్ తదితరులు ఈ సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ సభలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, పలువురు ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశం లో నాయకులు చెట్టుపాక ప్రభాకర్, బక్కా నర్సింగ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రకు వీడ్కోలు పలుకుతున్న బంజారాహిల్స్ పోలీసు అధికారులు, సిబ్బంది.

భవనాలకు అనుమతుల జారీలో జాప్యం

ముడుపులిస్తేనే ముందుకు కదలుతున్న పైళ్ళు

కూకట్ పల్లి జనవరి19ప్రభాతవార్త: బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాల అనుమతుల జారీలో విపరీతమైన జాప్యం జరుగుతోంది. కూకట్ పల్లి జోన్ సిటీ ప్లానర్ (సీపీ) కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. జిహెచ్ఎంసిలో ఎక్కడ లేని విధమైన కాలయాపన ఈ కూకట్‌పల్లి జోన్‌తో పాటు కూకట్‌పల్లి సర్కిల్‌లో మూత్రమే ఎందుకు జరుగుతోందని పలువురు బిల్డర్లతోపాటు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సిటీ ప్లానర్ (సీపీ)తోపాటు ఏసీపీ అవలంభిస్తున్న వైఖరి కారణంగా బిల్డర్లతోపాటు నిర్మాణదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నిర్మాణాల అనుమతుల కోసం జోన్ సిటీప్లానర్ కార్యాలయం, ఏసీపీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే నిర్మాణాల అనుమతులు సకాలంలో రావాలంటే కొందరఉ అధికారులు అడిగినన్నీ మామూళ్ళు ఇస్తేనే పనులు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇళ్ళ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుని అనుమతు ల కోసం కాళ్ళరిగేలా తిరిగినా ఫలితం కనిపించడంలేదు. ఓ వైపు జిహెచ్ఎంసి కమిషనర్ నిర్మాణాల అనుమతుల్ని సకాలంలో ఇవ్వాలని ఆదేశించినా ఇక్కడ ఫలితం కనిపించడంలేదు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు జేబులు నింపుకోవడంపైనే ద్యాస ఉండడంతో స్థానికుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కింది నుంచి పై స్థాయి వరకు డబ్బులు సమర్పించుకోనిది కనీసం పైలు సైతం ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. కొందరు ప్రతి పనికి ఓ రేటు కట్టి లంచాలు వసూలు చేస్తున్నారు. బ్రోకర్లను కలిస్తేనే తప్ప భవన నిర్మాణాల అనుమతులు మంజూరు కావడంలేదు. జోడు పదవులు నిర్వహిస్తోన్న ఓ ఏసీపీ అందుబాటులో ఉండడంలేదు. అందుబాటులో లేని సంబధిత అధికారి కారణంగా ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. సార్‌లేరా అంటే రాలేదనని సిబ్బంది సమాదానం చెబుతారు. మరుసటి రోజు వచ్చినా సమాదానం . సదరు అధికారి తన విదుల్ని చిత్తం వచ్చిన విధంగా నిర్వహిస్తున్నట్లు అర్థమవుతుంది. దీంతో చేసేది ఏమి లేక బ్రోకర్లను కలవడం లేదా లైసెన్స్ ప్లానర్లను కలువాలల్సిన పరిస్థితి నెలకొంది. అక్రమాలకు అడ్డాలుగా మూరిన కూకట్‌పల్లి సిటీ ప్లానర్, కూకట్‌పల్లి ఏసీపీ కార్యాలయాలపై అవవినీతి నిరోధక శాఖతోపాటు విజిలెన్స్ విభాగాలు దృష్టిసారించడంలేదనే విమర్శలు ఉన్నాయి.

కాసులు కురిపిస్తున్న అక్రమ నిర్మాణాలు..

కూకట్‌పల్లి సర్కిల్52 కార్యాలయంతో పాటు మాదాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఇంచార్జీ ఏసీపీగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తోన్న ఓ అధికారి అక్రమ నిర్మాణాలకు తన వంతు సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఓ వైపు ఆదేశాలు ఇస్తుంటే మరో వైపు మాదాపూర్, కూకట్‌పల్లి సర్కిళ్ళలోని పలు ప్రాంతాల్లో అడ్డూ అదుపు లేకుండా నిబంధనలకు విరుద్దంగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. కొందరు అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తూ మామూళ్ళకే పరిమితం కావడంతో అనేక మది నిర్మాణదారులతోపాటు కొందరు బిల్డర్లు అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలనునిర్మిస్తుండడంతో గ్రేటర్‌కు రారావాల్సిన కోట్లాది రూపాయలు అక్రమారుల జేబుల్లోకి వెళ్తున్నాయి. వాస్తవానికి అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి తాము అనుమతి ఇచ్చిన విధంగా నిర్మాణాలు జరగుతున్నాయా లేదా అనేది పరిశీలించి నిబంధనలను పాటించకుండా కొనసాగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సి వుండగా అందుకు విరుద్దంగా అక్రమ నిర్మాణాల నుంచి పెద్దమొత్తంలో ముడుపులు తీసుకుని అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే అక్రమ నిర్మాణాలు కాసులు కురిపిస్తున్నాయని చెప్పవచ్చు. నివాసయోగ్యమై భవనాల అనుమతి తీసుకుని నిర్మాణదారులు వ్యాపార వాణిజ్య సమాదాయాలను నిర్మిస్తున్నారు. ఒక్కో ఫ్లోర్‌కు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు ఉన్నతస్థాయి అధికారుల వరకు భారీగానే వసూళ్ళకు పాల్పడుతూ అక్రమంగా కోట్లాది రూపాయాలను సంపాదిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భవన నిర్మాణాల అనుమతుల జారీలో ఎందుకు ఆలస్యం అవుతోందని సిటీ ప్లానర్ తులసీరాంని వివరణ కోరగా జాప్యం జరుగడం వాస్తవమేనని, అయితే సకాలంలోనే నిర్మాణ అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం

ప్రసంగిస్తున్న భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి

చిక్కడపల్లి జనవరి 19 (ప్రభాతవార్త) : గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ లో ఆటో బంద్ అని ప్రచారంలో వాస్తవం కాదని ఆటో బంద్ లేదని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, తెలంగాణ స్టేట్ ఆటో యూనియన్ అధ్యక్షులు నంద కిషోర్ , ప్రధాన కార్యదర్శి బి పెంటయ్య గౌడ్, యండి హబీబ్ స్పష్టం చేసారు. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను మోసం చేసిన మాట వాస్తవం అని దానికి గాను రాబోవు మున్సిపల్ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని తెలంగాణ స్టేట్ ఆటో ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని హామీలను ఎందుకు ఇచ్చిందని బియంయస్ ప్రశ్నించింది. ఆటో డ్రైవేట్ రవాణా కార్మికుల కోసం సంక్షేమ బోర్డు అమలు చేయాలని, ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్లకు ఏటా 12 వేల రూపాయలు బకాయిలతో చెల్లించాలని, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీబర్స్మెంట్ చేయకపోవడం వలన రవాణా కార్మికుల పిల్లల చదువులు ఆగం అవుతున్నాయని, వెంటనే ఫీజు రీయింబర్సమెంట్ డిమాండ్ చేసారు. ఓలా,ఉబర్, ర్యాపిడో అక్రమ బైకులను వెంటనే బంద్ చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. అసలే ఆటో డ్రైవర్ల వ్యాపారం దెబ్బతిని రోజు ఆర్థిక స్తితి దిగజారిన నేపథ్యంలో ఆటో బంద్ చేయాలని అనుకోవడం లేదని, కావున ఆటో బంద్ చేయడం లేదని ఆటో డ్రైవర్లు అందరూ ఆటోలు నడుపుకోవాలని తెలియ చేసారు.

ప్రత్యామ్నాయంపై రైల్వే అధికారులతో చర్చిస్తా : కోట నీలిమ

మెథడిస్ట్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతున్న కోట నీలిమ.

బేగంపేట జనవరి 19,ప్రభాతవార్త బేగంపేట మాతాజీనగర్ నుంచి నిత్యం ఉపాధి కోసం కార్మికులు రైల్వేట్రాక్ దాటుకుని అవతలి వైపు ఉన్న మెథడిస్ట్ కాలనీ,ఉమానగర్,కుందన్‌బాగ్ తదితర ప్రాంతాలకు వెళుతుంటారు.అయితే ఇటీవల కాలంలో రైల్వే అధికారులు ట్రాక్ పక్కనే గోడ నిర్మిస్తుండటంతో తాము ప్రతి రోజు పనుల కోసం కుందన్‌బాగ్, ఉమానగర్, మెథడిస్ట్ కాలనీకు వెళ్లడానికి అంతరాయం ఏర్పడుతుందని,తమకు ప్రత్యామ్నాయంగా ఏదైనా మార్గం చూపాలంటూ కూలీలు,మెథడిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ విషయాన్ని బేగంపేట డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశాల్‌సుధాంకు తెలియజేసారు.ఈ విషయాన్ని ఆయన సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమ దృష్టికి తీసుకు వెళ్లారు.దీంతో వెంటనే ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని కాలనీ అసోసియేషన్ సభ్యులు,పనికోసం వెళ్లే వారితో చర్చించారు.గోడ నిర్మించినా రాకపోకలకు అంతరాయం లేకుండా చిన్న గేటు ఏర్పాటు చేసినట్లేతే ఇబ్బందులు ఉండవని అసోసియేషన్ సభ్యులు కోట నీలిమకు వివరించారు. దీంతో ఆమె తాను ఈ విషయాన్ని రైల్వే డివిజనల్ మేనేజర్ ను కల్సి సాధ్యమైన పరిష్కారాన్ని కనుగొంటామని ఆమె తెలియజేసారు.ఈ సమావేశంలో సోమాజీ గూడా కార్పోరేటర్ సంగీతా యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశాల్‌సుధాం,శ్రీనివాస్‌యాదవ్,చిరంజీవి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పంజాబీ సేవా సమితి ఆధ్వర్యంలో 'లోహ్రీ సగన' వేడుకలు

పంజాబీ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన 'లోహ్రీ సగన' వేడుకల్లో పాల్గొన్న నవీన్ మిట్టల్

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త పంజాబీ సేవా సమితి 27వ 'లోహ్రీ సగన' వేడుకలు సికింద్రాబాద్‌లోని తివోలి గార్డెన్స్ ఘనంగా జరిగాయి. అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు,పంజాబీ సమాజం సభ్యులతో ఉత్సాహభరితంగా ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హాజరయ్యారు. సాంప్రదాయ భోగి మంటలను ముఖ్యఅతిథితో పాటు పంజాబీ సేవా సమితి ప్యాట్రన్స్ రవి ఓహ్రీ, డి.ఎన్.గౌరీ, ప్రేమ్‌కపూర్ ,రమేష్ పాసి, పంజాబీ సేవా సమితి అధ్యక్షుడు దీపక్ కుమార్ జైరత్, పూర్వ అధ్యక్షులు పాల్ శర్మ, యోగేష్ సర్పాల్, పర్దీప్ లూంబా, సునీల్ పూరి, ఉమేష్ థక్రాల్, ఉపాధ్యక్షులు జగ్మోహన్ సచ్దేవా, నవీన్ పాసి, అనూప్ ఫాకే, రోమి అరోరా, కోశాధికారి యోగేష్ సర్పాల్, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ గనోత్రా, జాయింట్ సెక్రటరీ అమిత్ ఖర్బందా, అడ్వైజరీ కమిటీ సభ్యుడు ముఖేష్ అరోరా తదితరులు ప్రారంభించారు. పంజాబీ ఆచారం ప్రకారం నువ్వులు, బెల్లం, మొక్కజొన్నలు, వేరుశెనగలను పవిత్ర అగ్నిలో భక్తితో సమర్పించారు. అనంతరం ప్రజాశ్రేయస్సు, సామరస్యం, ఆశీర్వాదాల కోసం ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ పంజాబీ సేవా సమితి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మన సంస్కృతి, వారసత్వాలను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు దోహదపడతాయన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉండే ప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకుపోతూ విలువలతో కూడిన మెరుగైన జీవితాన్ని గడపాలన్నారు. పంజాబీ సేవా సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు గుల్షన్ పస్రిజా, రమేష్ తనేజా, నితిన్ టాండన్, విశాల్ భాటియా, జైపాల్ ఖురానా, మహిళా విభాగం సభ్యులు ప్రీతా అరోరా, నందా మల్హోత్రా, రష్మి ఖన్నా, మెహ్రో, షైలీ కపూర్, రచిత్ పూరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ వడ్డించిన పంజాబీ రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు.

సికింద్రాబాద్ బచావ్ తలసాని ఆడుతున్న ఒక రాజకీయ డ్రామా

ప్రసంగిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత శీలం సత్యనారాయణ, శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నరసింగ రావు

చిక్కడపల్లి జనవరి 19 (ప్రభాతవార్త) : మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి సికింద్రాబాద్ బచావ్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపడం దురదృష్టకరమని ముషీరాబాద్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నేత శీలం సత్యనారాయణ, శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నరసింగ రావు విమర్శించారు. సోమవారం గాంధీనగర్ లో జవహర్ నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నేతలు శీలం సత్యనారాయణ, గొనె సల్మాన్ రాజ్, గుర్రం శంకర్, గుండు జగదీష్ బాబు, గుండు సురేందర్, బింగి సాయికీర్తి (బాబ్జి) లతో కలిసి ప్రసంగించారు. పది సంవసరాల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా మంత్రిగా పనిచేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్, అప్పట్లో సికింద్రాబాద్ ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా లేదా కార్పొరేషన్‌గా మార్చే అవకాశం ఉన్నా ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపని తలసాని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాను ఏర్పాటు చేసి అందులో సికింద్రాబాద్‌ను కలిపితే, ఏదో అన్యాయం జరిగిపోయిందంటూ రచ్చ చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇకనైనా ఇలాంటి రెచ్చగొట్టే కార్యక్రమాలకు స్వస్తి పలికి, ప్రజల అసలు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు సురేష్ యాదవ్, నర్సింగ్, సబర్మతి రాజు, బాబు రావు, రాజు, శ్రీనివాస్, కృష్ణ యాదవ్, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ విగ్రహాన్ని మద్దిమడుగులో వద్దు ..హైదరాబాద్ లేదా యాదగిరిగుట్టలో పెట్టాలి

హైదరాబాద్,జనవరి 19,ప్రభాతవార్త: లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని నల్లమల అటవీ ప్రాంతం మద్దిమడుగులో పెడితే ఊరుకోబోమని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మోతీలాల్ నాయక్ హెచ్చరించారు.లంబాడీల జాతి మీద ఏమాత్రం గౌరవం ఉన్నా హైదరాబాద్లో లేదా యాదగిరిగుట్టలో సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి సేవాలాల్ విగ్రహాన్ని రూ.2 వేల కోట్ల తో ఏర్పాటు చేస్తామని హామీనివ్వడాన్ని స్వాగతిస్తున్నామని కానీ, నాగర్ కర్నూల్ జిల్లా మద్దిమడుగు అటవీప్రాంతంలో సేవాలాల్ విగ్రహాన్ని పెడితే ఆయనను అగౌరవపరిచినట్టేనని, తమ జాతికి అవమానించినట్టేనన్నారు. సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న మద్దిమడుగులో ఆయన విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేస్తే అడ్డుకొంటామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో యాదగిరిగుట్టలో పది ఎకరాల స్థలంలో సేవాలాల్ మందిరాన్ని ఏర్పాటుచేస్తామని అప్పటి సిఎం కెసిఆర్ హామీనిచ్చారని, ఈ విషయాన్ని లంబాడి ప్రజా ప్రతినిధులు సిఎం రేవంత్ రెడ్డి కి గుర్తుచేయాలని కోరారు. అదేవిధంగా, మున్సిపల్ ఎన్నికల్లో జనాభా ప్రకారం గిరిజన లంబాడీలకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర చందు నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి దరావత్ గణేశ్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగు నాయక్, గ్రేటర్ హైదరాబాద్ రామ్ లాల్ నాయక్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సరితా బాయి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

సామాజిక సంస్కరణ కవి వేమన : విశ్రాంత న్యాయమూర్తి సత్యనారాయణ ప్రసాద్

ప్రసంగిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ పాటిబండ్ల సత్యనారాయణ ప్రసాద్

చిక్కడపల్లి జనవరి 19 (ప్రభాతవార్త) : నాలుగు చరణాలు ఆటవెలది పద్యాలతో లోతైన భావాలను సామాజిక సంస్కరణ కోసం చెప్పిన కవి వేమన అని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ పాటిబండ్ల సత్యనారాయణ ప్రసాద్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా యోగి వేమన యాది లో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ డాక్టర్ సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ అధికారి బ్రౌన్ వేమన పద్యాలు పరిస్కృతం చేయటం కోసం కృషి చేశారని చెప్పారు. ప్రపంచ సాహిత్యం లో సోక్రటీస్ కి ఉన్న గుర్తింపు వేమన కి వుంటుందని బ్రౌన్ చెప్పిన మాటలు గుర్తు చేశారు. ఐక్యరాజ్య సమితి లో వేమన ప్రపంచ కవులు లో ఒకడు గా గుర్తింపు పొందారు అని చెప్పారు వేమన శతకం పద్యాలు లో కొన్ని ఇనా తెలియని వారు లేరు అన్నారు నేటి తరం వారికి వేమన శతక పద్యాలు నేర్పితే సమాజం పై మానవ సంబంధాల పై అవగాహన కలుగుతుంది వ్యక్తిత్వ వికాసం కు వేమన పద్యాలు ఉపయుక్తం అన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాయకుడు శ్రీధర రామ సుబ్రహ్మణ్యం సీనియర్ పత్రికా రచయిత జయ సూర్య , రామ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యాబోధనలో అధ్యాపకులు స్వీయ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి : వైద్యురాలు శాంతి బి.రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యురాలు డా. శాంతి బి. రెడ్డి

చిక్కడపల్లి జనవరి 19 (ప్రభాతవార్త) : విద్యాబోధనలో అధ్యాపకులు భావోద్వేగాన్ని నియంత్రణలో ఉంచుకుని స్వీయ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని ఎంతో

న్యూ సిటీ కాలనీలో ఘనంగా ముగిసిన అధ్యయన ఉత్సవాలు

బోయిన్‌పల్లి వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర అలయంలో కొనసాగుతున్న అధ్యాయన ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ బ్రహ్మోత్సవాలు 25 వసంతాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ వేడుకల్లో నిర్వహించిన రథ యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నప్రతినిధులు సుమంత్ రెడ్డి, ఆలయ అర్చకులు రంగనాథ చారిలు, శ్రీకాంత్,పవన్, ఆలయ సభ్యులు నారాయణ, యాదయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : కొంతం దీపిక

అడ్డగుట్ట,జనవరి 19 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సోమవారం మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత గంగవార్‌కు వినతిపత్రం అందజేశారు.

మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక

బిఆర్ఎస్ నేత ఆనంద్‌గౌడ్‌పై దాడి

గోషామహల్,జనవరి19ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం బేగంబజార్ డివిజన్‌లోని మచ్చి మార్కెట్ ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్‌పై బేగం బజార్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ జి.శంకర్ యాదవ్,స్థానిక శాసన సభ్యులు రాజాసింగ్ పి.ఏ.కృష్ణలు దాడి చేసినట్లు ఆనంద్ కుమార్‌గౌడ్ గోషామహల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.సోమవారం బిఆర్ఎస్ నేత ఆనంద్‌కుమార్ గౌడ్ స్థానిక ప్రజల వినతి మేరకు చేపలమార్కెట్‌లో పర్యటించి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్,ఎమ్మెల్యే పి.ఏ కృష్ణలు తమ ఏరియా అంటూ బండ బూతులు తిడుతు తనపై దాడి చేసినట్లు తెలిపారు. దాడికి గురైన ఆనంద్‌కుమార్‌గౌడ్ గోషామహల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తనపై కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్,ఎమ్మెల్యే పి.ఏ కృష్ణలు దాడి చేసినట్లు పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ అంత్యోధయ తెలిపారు.

మెరుగైన పారిశుధ్య వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. సోమవారం ముషీరాబాద్‌లోని పఠాన్‌బస్తీలో 22.75 లక్షల వ్యయంతో చేపట్టబోయే డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను ఆయన స్థానిక కార్పోరేటర్ ఎం.సుప్రియా నవీన్‌గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ డ్రైనేజి సమస్య ఉన్నా సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలు పరిష్కరిస్తూ, అవసరమైన ప్రాంతాలలో నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటుచేయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలలో కొందరు ప్రాంరంభోత్సవ సమయాలలో వచ్చి, ఆ పనులు తామే చేయిస్తున్నామంటూ ప్రచారం చేసుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈరోజు ఏక్‌మినార్ మసీదు సమీపంలో ఉన్న ఆమీర్ గరీబ్ కిరాణా స్టోర్స్ నుంచి బంధన్ ఫంక్షన్ హాల్ వరకు చేపట్టిన పైప్ లైన్ పనులతో ఇక్కడ డ్రైనేజి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర

డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

మంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, వివిధ డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీధర్‌రెడ్డి, రాకేష్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, స్థానిక బీఆర్ఎస్ నేతలు దీన్‌దయాళ్‌రెడ్డి, శ్రీధర్‌చారి, శివముదిరాజ్, ఇమ్రాన్‌ఖాన్, జావీద్‌ఖాన్, మహబూబ్ ఖాన్, ఫిరోజ్‌ఖాన్, మహ్మద్ సర్వర్, బల్ల ప్రశాంత్, శంకర్‌ముదిరాజ్, వల్లాల శ్యాం యాదవ్, కాంగ్రెస్ నేతలు ఆర్.కల్పన యాదవ్, పెండెం శ్రీనివాస్‌యాదవ్, పట్నం నాగభూషణం, మోహిన్, జి.ఎన్.చారి, రామ కృష్ణముదిరాజ్, బీజేపీ నాయకులు నవీన్‌గౌడ్, వాసు, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పట్ల వేగంగా స్పందించాలి : జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ సృజన

నార్సింగి, జనవరి 19 ప్రభాతవార్త : అన్ని విభాగాల అధికారులు ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించాలని జీహెచ్ఎంసి అడిషనల్ కమీషనర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. నార్సింగి సర్కిల్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలేమిటీ? వాటి పరిష్కారం కోసం ఎలాంటి ప్రణాళికలు రూపొందించారు? ప్రజల ఇబ్బందులను త్వరగా దూరం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలేమిటీ? తదితర అంశాలపై కూలంకుశంగా చర్చించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమయానికి కార్యాలయాలకు చేరుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, జవాబుదారితనంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఏ ప్రాంత ప్రజలు, ఏ సమస్యను మీ దృష్టికి తీసుకు వచ్చిన వేగంగా పరిష్కరించాలని, ఏమైనా శాఖాపరమైన ఇబ్బందులుంటే నన్ను సంప్రదించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది అందరం ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో వేగంగా స్పందిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి డిసి కృష్ణమోహన్‌రెడ్డి, ఎఎంసిలు నాగేంద్రబాబు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో సమావేశమైన జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ జి.సృజన.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జనవరి 19, ప్రభాతవార్త : నిత్య జీవితంలో ఒత్తిడి, భయాలు నుంచి ఉపశమనం పొందడానికి ఆధ్యాత్మిక సహాయపడుతుందని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, అందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ 296 డివిజన్ శంభీపూర్‌లోని శ్రీశ్రీశ్రీ మల్లన్న ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని శ్రీశ్రీశ్రీ మల్లన్న ఎల్లమ్మ తల్లి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ మల్లన్న కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నిర్వహణ పనులు

నిట్ నెం : 39/EE-25&26/CRZ/GHMC/2025-26

పనిపేరు : క్ర.సం. 1 నుండి 38. ఆంచనా ధర (రూ.లక్షలలో): రూ. 164.76 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు మరియు సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 16.01.2026 మ.02.00గం. వద్ద. బిడ్స్ స్వీకరణ చివరి తేది: 23.01.2026 మ.2.15గం.వద్ద. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నం. శ్రీమతి ఇందిరాబాపై, SE (FAC) & EE, సర్కిల్-25 & 26, బార్మినార్ జోన్, మసీదు గ్రౌండ్, దరాబ్ జంగ్ కాలనీ, సంతోష్‌నగర్, హైదరాబాద్. ఫోన్ నెం: 9963025505. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 25-సంతోష్‌నగర్ మరియు 26-యాకుత్‌పురా, CRZ
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.

DIPR.NO.13913-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 19.01.2026

ప్రగతి నగర్ డంప్ యార్డు గ్రేడ్ స్థలాన్ని ప్రజా వినియోగంలోకి తేవాలి : ఆకుల సతీష్

నిజాంపేట్, జనవరి 19, ప్రభాతవార్త ప్రగతి నగర్ డంప్యాడ్ గ్రేడ్ స్థలాన్ని కాపాడి ప్రజా వినియోగంలోకి తేవాలని ఆకుల సతీష్ సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో డిస్టిక్ రెవెన్యూ అధికారి హరిప్రియకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో సర్వే నెంబర్ 304,305 కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన 5 ఎకరాల ప్రభుత్వ భూమి గత 20 సంవత్సరాలుగా ప్రగతి నగర్ గ్రామ పంచాయతీ కోట్లాది రూపాయలు వెచ్చించి డంపింగ్ యార్డ్, వైకుంఠధామంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. 2020లో నిజాంపేట్ కార్పొరేషన్ ఆవిర్భవించిన తర్వాత నిజాంపేట్ కార్పొరేషన్ దాదాపు కోటి రూపాయల పైచిలుకు వెచ్చించి అభివృద్ధి పేట్ కార్పొరేషన్‌కు చెందిన ప్రగతి నగర్ స్వాధీనం చేసుకోవడమే కాకుండా డంపింగ్ యార్డ్ నందు సామాను మొత్తం కూడా ఎత్తుకెళ్లిన పోలీసు కేసు నమోదు చేయక పోవడం గమనార్హం. గతంలోనే తాము పోరాటం చేయడం జరిగిందని, ఇప్పుడు కూడా హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన సరైన సర్వే చేయకపోవడం వల్ల 42 ఎకరాల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 304, 305 సంబంధించింది అయినా గత ప్రభుత్వంలో శాంసిగూడ నెంబర్ 57 చూపించడంపై తప్పు సరిదిద్దడానికి తక్షణమే ఏడి, ఆర్జెడి సర్వే చేయాలని కోరారు. ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రగతి నగర్ చెందిన ఐదు ఎకరాల డంపింగ్, గ్రేవి యార్డ్‌ని మళ్లీ నిజాంపేట సర్కిల్‌కి అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా గత ప్రభుత్వంలో జరిగిన తప్పుని కాంగ్రెస్ ప్రభుత్వమైన సరిదిద్దాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అమలే శ్వరి, అరుణ్ రావు, పాండు, ఎల్ల స్వామి పాల్గొన్నారు.

చేయడం జరిగిందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2023లో మాజీ మంత్రి అండతో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల సహకారంతో సర్వే నెంబర్ 57, శంసీగూడకు చెందిన దేశ్ పాండే భూమి అంటూ, సుప్రీంకోర్టులో కేసు గెలిచామని ఆగమేఘాల మీద టిఆర్ఎస్ ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు దేశ్ పాండేకి, ఎక్సెల్ ప్రాపర్టీ కంపెనీకి రిజిస్ట్రేషన్, పాస్బుక్ మెడిటేషన్ చేయడం జరిగిందన్నారు. ఇదే అదునుగా టిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో దేశ్పాండే, కేటీఆర్‌కు అత్యంత సన్నిహితమైన ఎక్సెల్ ప్రాపర్టీ సంస్థ నిజాం

IN THE COURT OF HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE - CUM XIV ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No. 14 of 2026

Between:
Smt. Kakumanu Vijaya Mary & 2 Others
...Plaintiffs
AND
1.The Mandal Revenue Officer/ Tahasildar, Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. All Concerned
...Defendants

NOTICE

Please take notice that above named Plaintiffs have filed the above suit to declare the plaintiff as the legal heirs of Sri.KAKUMANU SEBASTIAN. If Anyone has any objection/claim in the above suit, they can appear in court either in person or through the duly instructed counsel to answer all the material questions on 07.03.2026 at 10:30 AM and are directed to produce the documents upon in support of their defence else the matter shall be decided in accordance with law.

[BY ORDER OF THE COURT]
Sd/-
B.V.MADHAVA REDDY, SHILPA,
Advocates
Villa No.28, Shikara Tranquil, Cherlapally, Kapra Circle, Medchal – Malkajgiri Dist.

పేరుకుపోయిన మట్టిని తొలగించండి

కుత్బుల్లాపూర్, జనవరి 19 ప్రభాతవార్త జీడిమెట్ల సర్కిల్ న్యూ వివేకానంద నగర్ లో సుదీర్ఘకాలంగా రోడ్డుపై, మోరీలపై పేరుకుపోయిన మట్టిది బ్బలను తొలగించి కాలనీ వాసులకు తోడ్పడాలని జీడిమెట్ల సర్కిల్55 సంక్షేమసంఘ ప్రతినిధులు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఝూనె కలిసి మొరపెట్టుకున్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT HYDERABAD.
ABR.CF.No. HD 163 of 2025

Between:-
M/s Margadarsi Chit Fund Private Limited, Kothi Branch, Rep. By Its Foreman/Branch Manager ...Petitioner/Disputant
And
Mr. Naigupula Vykunta Rao & Others ...Respondents/Opponents

TO,
Opponent.No.1: Mr. Naigapula Vykuntha Rao S/o Naigapula Ananda Rao. DOB 10/07/1986, Occ Chairman And M.D M/s. T-Homes Infra Pvt Ltd, 3 rd Floor NVR. Towers Opp.NTR Memomrial Trust Blood, Bank, Road No.2, Banjara Hills, Hyd-500034., R/o. Plot No.3, H.NO.10-104/1/2 Peerzadiguda Main Road Medipally Mandal Medchal-Malkajgin Dist -500039
Opponent.No.2: MR NIDDANA VEERENDRA KUMAR S/O NIDDANA NARAYANA RAO, DOB 11/07/1986, OCC Realtor M/s T-Ventures Flat No 405 Niramala Kubera Heights. Beside Spark Hospital Uppal Main Road. Peerzadiguda, Medchal-Malkajgiri Dist-500039. R/o. Flat No 402. Niramala Kubera Heights, Beside Spark Hospital, Uppal Main Road. Peerzadiguda, Medchal-Malkajgiri Dist-500039.
Opponent.No.3: Mr. Dumpala Padma Reddy S/O Dumpala Malla Reddy, DOB 23/07/1980, W/as SENIOR CONSULTANT, EMP.CODE 74459 FS, M/s Capgemini Technology Services (I) Ltd. Opp ICICI Bank Towers, Nanakramguda, ISB Road, Financial District, Gachibowlil, Hyderabad-500032 R/o. H.NO 1-7-32/A. Sri Sai Heights, Block-A, Flat No:502. Street No.8. Behind SVM Grand Hotel, S.S Nagar, Habsiguda. Hyd.-500007.
Opponent.No.4: Mr Pallepu Praveen Kumar. S/o. Pallepu Soma Lingam, DOB: 11/11/1975, Occ: PARTNER, M/S. T-Ventures. Flat No: 405, Niramala Kubera Heights. Beside Spark Hospital Uppal Main Road Peerzadiguda Medchal Malkajgiri Dist-500039, R/o. Plot No 3. H.NO:1-4-172/3 Pallepu Nivas Park View Residential Colony, Sainikpuri, Sec-bad-500094
Opponent.No.5: Mr. Bhupathi Janardhana Rao, S/o. Bhupathi Basava Raju, DOB: 01/07/1978, Occ:Realtor, R/o. H.NO:7-71/35, Maheswari Nagar, Beside Swathi Tiffins, Street No:8, Habsiguda, Hyderabad-500007
Opponent.No.6: Mrs. Naigapula Vimala, W/o. Naigapula Vykuntha Rao, DOB:12/02/1990, Occ: Land Lady, R/o. Plot No:3, H.NO.10-104/1/2, Peerzadiguda Main Road, Medipally Mandal, Medchal-Malkajgiri Dist.-500039.
Opponent. No.7: Mrs. Killari Santoshi, W/o. Late Killari Minna Rao, A/A 38 Years, Occ: House Wife, R/o. Plot No. 64, H.NO:3-7-42/B, Indira Nagar Colony, Beside Markandeya Temple, Ramanthapur, Hyderabad-500013.
Opponent. No.8: Mr. Killari Sumanth, S/o. Late Killari Minna Rao, A/A 19 Years, Occ:Student, R/o. Plot No:64, H.NO:3-7-42/B, Indira Nagar Colony, Beside Markandeya Temple, Ramanthapur, Hyderabad-500013.
Opponent.No.9: Ms. Killari Amurutha, D/o. Late Killari Minna Rao, A/A 16 Years, Occ: Student, R/o. Plot No:64, H.NO:3-7-42/B, Indira Nagar Colony, Beside Markandeya Temple, Ramanthapur, Hyderabad-500013. **(Opp No.1 is the Member, Opp No.2 to 6 are the Guarantors and Opp No.7 to 9 is the Legal Heir of deceased guarantor of Mr.Killari Minna Rao).**
Please Take Notice That The Above Dispute Is Filed Against You For Recovery Of **Rs.1,69,104/-** (Rupees One Lakh Sixty Nine Thousand One Hundred Four Only) And The Same Is Posted To **31.01.2026,** For Your Appearance BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, AT HYDERABAD At 11.00 A.M. If You Fail To Attend The Office Of Deputy Registrar Of Chits/Arbitrator On That Day The Matter Will Be Heard And Decided Exparte.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

ఆలయ అభివృద్ధికి కుడిపూడి సుబ్బారావు ఎనలేని సేవలు

: వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 19, ప్రభాతవార్త : కుడిపూడి సుబ్బారావు భక్తి, సేవ, నిబద్ధతతో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. సోమవారం కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్2 లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు ట్రస్టీ దివంగత కుడిపూడి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాట్లాడుతూ ఆయన జీవి తం సమాజ సేవకు అంకితమైందని ముఖ్యంగా ఆలయ నిర్వహణ లో నిజాయితీతో, భక్తిశ్రద్ధలతో పని చేసి అందరి మన్ననలను పొం దారని తెలిపారు. సుబ్బారావు ఆకస్మిక మరణం కుటుంబ సభ్య లకు మాత్రమే కాకుండా ఆలయ భక్తులు స్థానిక ప్రజలకు తీరని లోటని రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫతేనగర్‌లో కార్పొరేటర్ వైఫల్యాలపై నిరసన

దిష్టి బొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

మూసాపేట్, జనవరి 19, ప్రభాతవార్త ఎలా ఉందో ఫతేనగర్.. అలానే ఉంది ఫతేనగర్ అనే నినాదంతో ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్న బీజేపీ నాయకుడు కంచి మహేందర్ నాయకత్వంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ వైఫల్యాలకు నిరసనగా సోమవారం దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఫతేనగర్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం ప్రజా సమస్యలపై కార్పొరేటర్ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్టు కంచి మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫతేనగర్ అభివృద్ధి విషయంలో పాలకుల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తాము నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు బాలేష్, శివ, ప్రమోద్, సురేష్, ఉష, రేవప, అరవింద్, రవి, రమేష్, గుప్తా, నాగేష్, దుర్గాప్రసాద్, వినీత్, దినేష్, రాకేష్, రఘు, శ్రీని వాస్, దశరథ్‌తో పాటు పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఫతేనగర్ ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE HYDERABAD
ABR/CF/No. HD. 760 of 2024

Between:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, (formerly known as Margadarsi Chit Fund Limited) HIMAYATH NAGAR BRANCH, Rep by its Manager Mr. Venkata Vijaya Kumar ...DISPUTANT
AND
Mrs Allada Sarath Kumrai & Others ...OPPONENTS

OPPONENT No.3:
Mr Indugapalli Ramanuja Rao, S/o Indugapalli Rama Krishna Chandra Rao, DOB: 18/12/1964, Occ: Advocate, R/o H.No.1-2-53, Flat No.202, 2nd Floor, Odean Enclave, Beside E-Seva, Domalaguda, Hyderabad-500029.
OPPONENT No.5:
Mr Maddur Mahesh Reddy S/o Maddur Chenna Reddy, DOB: 06/04/1973, W/as: Enterprise Architech, Emp.Code : 00130, Prokarma Soft Tech Pvt Ltd, Sez Unit, 6h Floor, North Tower, Oivya Sree Orion, Block-7, Raidurg (V). Serilingampally, Gachibowli. Hyderabad - 500032, R/o Flat No. 202, GB Apanments, Raj Bhavan Road, NR BabuKhan Millineum Center, Somajiguda, Hyderabad-500082.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.27,52,089/-** (Rupees Twenty Seven Lakhs Fifty Two Thousand Eighty Nine Only) same is posted to **28.01.2026** for your appearence before the office of Deputy Registrar of Chits Arbitrator, M.J. Market, at Hyderabad at 11.00 A.M. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided ex parte.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR//
Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE HYDERABAD
ABR/CF/No. 264 of 2025

Between:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, (formerly known as Margadarsi Chit Fund Limited) HIMAYATH NAGAR BRANCH, Rep by its Manager Mr. Venkata Vijaya Kumar ...DISPUTANT
AND
Mr Kondooru Raja Shekar & Others ...OPPONENTS

OPPONENT No.1:
Mr Kondooru Raja Shekar S/o Kondooru Pandu Rangaiah, DOB: 13/07/1977, Occ: Manager, M/s Manikanta Gas Agency (HP Gas Distributor), Dubbak, Siddipet Dist-502108., R/o H.No: 7-200/5/A, Near Fish Market, Dubbak, Siddipet Dist-502108.
OPPONENT No.2:
Mr Akula Laxman S/o Akula Narsaiah, DOB: 01/06/1972, W/as: SA-Maths, Emp. code : 1810582, M.P.U.P.S, Gosanpally, Dubbak, Siddipet-502108., R/o. H.No.6-121/1, Old Road, Dubbak, Siddipet- Dist 502108 .
OPPONENT No.3:
Mr Gangam Srinivas Reddy S/o Gangam Balreddy. DOB: 20/06/1974. Occ: Prop, SR College of Education, Sagamitra Degree College, Siddipet - 502103., R/o Plot No.25, Eshwar Nagar, Musthabad Road, Siddipet - 502 103.
OPPONENT No.4:
Mr Konda Sudheer S/o Konda Narsimloo, DOB: 10/08/1980, Occ: Prop, M/s Colours Mobiles & Gift Articles, Dubbak, Siddipet Dist-502 108., R/o H.No:4-84, Dubbak, Siddipet Dist-502108.
OPPONENT No.5:
Mrs Sadu Anuradha W/o Kondooru Raja Shekar, D/o Sadu Krishna Murthy, DOB: 26/08/1981, Occ: Prop, M/s Sri Anjaneya Paper Cups, Ramakkapet, Dubbak (Mandal), Siddipet Dist-502108, R/o H.No: 7-200/5/A, Near Fish Market, Dubbak, Siddipet Dist-502108.
OPPONENT No.6:
Mr Gavvala Nageshwar Rao S/o Gavvala Lingaiah, DOB: 10/01/1974, W/as : SG Teacher, Emp.code: 1809115, MPPS, Chellapur, Dubbak Mandal, Siddipet Dist-502 108., R/o Flat No:G-5, Thlrumala Sapphire, Ganesh Nagar, Siddipet-502103.

Please take notice that the above Dispute is filed agaist you for recovery of **Rs.7,21,747/-** (Rupees Seven Lakhs Twenty One Thousand Seven Hundred Forty Seven Only) same is posted to **28.01.2026** for your appearence before the office of Deputy Registrar of Chits Arbitrator, M.J. Market, at Hyderabad at 11.00 A.M. If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE HYDERABAD
ABR/CF/No. HD. 279 of 2025

Between:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, (formerly known as Margadarsi Chit Fund Limited) HIMAYATH NAGAR BRANCH, Rep by its Manager Mr. Venkata Vijaya Kumar ...DISPUTANT
AND
Mrs. Shaikh Lubna Ismail & Others ...OPPONENTS

OPPONENT No.1:
Mrs. Shaikh Lubna Ismail, W/o. Mohammed Nadeem, D/o. Shaikh Ismail. DOB: 26/06/1987, W/as Asst Store Manager, Emp. Code : TG 120, M/s. Continental Codings, International LLP, Franchisee Of American Eagle, Prajay Shopping Mall, Kothapet, Hyderabad-500035, R/o. H.No.16-11-16/T/8, 2nd Flr, Moosarambagh Bridge, Behind Indian Oil Petrol Bunk, Opp: Pista House, Malakpet, Hyderabad-500036.
OPPONENT No.2:
Mr. Arsham Sandeep Kumar, S/o Arsham Kumara Swamy, DOB: 17/10/1999, W/as: Fashion Consultant/, Levis Divn, Emp . Code : TG253, M/S. SBE Unique Retails Pvt Ltd, # 3-6-322 & 322/A, Street No.1, Harmony Plaza, Gagan Mahal, Himayath Nagar, Hyderabad-5000 29., R/o. H.No.8 2 613/75/C/65, Road No.11, NR Sri Saraswathi High school, Uday Nagar, Banjarahills, Hyderabad -500034.
OPPONENT No.3:
Mr. Mohammed Abdul Waseem, S/o Late Mohammed Abdul Hafeez, DOB: 22/11/1984, W/as: Store Manager/Levis Divn, Emp .Code: TG005, M/S: SBE Unique Retails Pvt Ltd, # 3-6-322 & 322/A, Street No.1, Harmony Plaza, Gagan Mahal, Himayath Nagar, Hyderabad-500029., R/o: H.No.8-4-51, Eidgah Street, old Bowenpally, Hyderabad-500011.
OPPONENT No.4:
Mr. Mir Karrar Ali S/o. Murtuza Ali, DOB: 15/02/1981, W/as: Store Manager/Levis Divn, Emp .Code : TG059, M/S: SBE Unique Retails Pvt Ltd, Plot No.25/A,B Ram Prabhakara Rao Towers , Opp: Cafe Coffee Day, Prasanthi Nagar, Vanasthalipuram, Hyd-bad-5000 70., R/o. H.No: 18-7-418/245, Bhavani Nagar, Yakuthpura, Haman Nagar, Hyderabad-500023.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.1,02,167/-** (Rupees One Lakh Two Thousand One H

శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీసుల కర్తవ్యం

: ఇన్‌స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి

చాదర్ ఘాట్‌లో గస్తీ నిర్వహిస్తున్న చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి తదితరులు

మలక్ పేట, జనవరి 19, ప్రభాతవార్త:
శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీసుల కర్తవ్యమని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి పేర్కొన్నారు. చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలలో పోలీసు సిబ్బంది తో కలిసి ముమ్మరంగా గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాలలో సిబ్బందితో కలిసి ముమ్మరంగా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపడుతున్నామని తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని,వేగ పరిమితిని పాటించాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు కాల్ చేయాలని పేర్కొన్నారు. ప్రజలుచట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వాదంతులు, పుకారులు నమ్మవద్దని కోరారు. 24 గంట లు ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

వెంకట్రామ్ నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి జనవరి 19, ప్రభాతవార్త:
ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకట్రామ్ నగర్‌లో దగ్గర స్థానికుల పిలుపు మేరకు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్డు డ్రైనేజీ సిసి రోడ్డు సమస్యను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఈశ్వర్, తులసి దాస్, గోపాలరావు, నర్సింగరావు, భార్గవి, కిషోర్, యాదగిరి, ప్రసాద్, జ్యోతి, సోమయ్య చందు తదితరులు పాల్గొన్నారు

మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి జనవరి 19, ప్రభాతవార్త:
మల్కాజ్‌గిరి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్‌లో రూ.29 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ప్రణాళికబద్ధంగా అమలు చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మల్కాజ్‌గిరి సర్కిల్ ఎఈ దివ్య జ్యోతి , స్థానిక కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్ ప్రారంభం...

తుర్కయంజాల్ జనవరి19,ప్రభాతవార్త
తుర్కయంజాల్ సర్కిల్లోని బచ్చన్ ప్లే స్కూల్‌లో సోమవారం అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్కూల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ... చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని , క్రీడల ద్వారా ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా ఉన్నతమైన శిఖరాలకు వెళ్లాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అత్యంత , మాధవి, రమిత, పల్లవి, శిరీష, శావనీ, సౌమ్య, బిందు, రాధిక,యామిని, లావణ్య, రమ్య, ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రామకృష్ణ

కుషాయిగూడ, జనవరి 19,ప్రభాతవార్త
విద్యుత్ మరమ్మతులలో భాగంగా ట్రీ కటింగ్ మెయింటెనెన్స్ కారణంగా నాగార్జున్ నగర్ 33/11 కెవి సబ్స్టేషన్ జై జవాన్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలోని ఆదర్శనగర్ జి.ఆర్ రెడ్డి నగర్ దేవినగర్, బిజిఆర్ కాలనీ, జై జవాన్ కాలనీ, మారుతి నగర్ ,న్యూ శ్రీనివాస నగర్, సాకేత్ టవర్స్, తిరుమల హార్మోని, మనోజ్లే మాపిల్ హోమ్స్,రాజరాజేశ్వరి కాలనీ, ల్యాండ్ మార్క్ ,జ్యోతి బిల్డర్స్,ప్రాంతాలలో మంగళవారం(నేడు) ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒకటి ముప్పై నిమిషాల వర కు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుషాయిగూడ రామకృష్ణ తెలిపారు.యంత్రాయాన్ని కి ప్రజలు సహకరించాలని కోరారు.

తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని కాశం గుట్ట వద్ద నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ఏర్పాటు చేయనున్న ధ్వజ స్తంభం కొరకు ఆలయ కమిటీ సభ్యులకు రూ. 4లక్షలు విరాళంను టీఆర్ఎస్ నాయకులు రొమ్కం భీం రెడ్డి, రొమ్కం శేఖర్ రెడ్డిలు అందజేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలి: ఆర్టిఓ కిష్టయ్య

మలక్ పేట ,జనవరి 19, ప్రభాతవార్త:
వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలని పురస్కరించుకొని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య ఆధ్వర్యంలో మలక్ పేట్ ఈస్ట్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాలలోని పాఠశాలలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపవద్దని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. మైనర్లకు ఎట్టి పరిస్థితులలో వాహనాలను ఇవ్వవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టులు ధరించాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విస్తృతంగా ట్రాఫిక్ నియమ,

విద్యార్థులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు తదితరులు

నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పలు ప్రాంతాలలో ర్యాలీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు వాహనాలను సురక్షితంగా నడుపుతూ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ లు నరేంద్ర పాల్ సింగ్, రాధిక బలరాం, ఏఎంవి ఐ లు జాన్, మధుసూదన్ రెడ్డి, రజిని, ఆశ్రఫ్ ఖాన్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ దృష్టి - మెరుగైన డ్రైవింగ్ ద్వారా రోడ్డు భద్రత కార్యక్రమం

తార్నాక, జనవరి 19 ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు అనుసంధానంగా వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో డ్రైవర్ దృష్టి - మెరుగైన డ్రైవింగ్ ద్వారా రోడ్డు భద్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈ నెల 11 నుంచి ఫిబ్రవరి 11 వరకు కొనసాగనుంది. హెవీ మోటర్ డ్రైవర్లకు మొదట తమ పేర్లను నమోదు చేసుకున్న వెయ్యి మందికి ఉచిత కంటి పరీక్షలు శస్త్ర చికిత్సలను చేయనున్నట్లు వాసన్ ఐ కేర్ వైద్య బృందం పేర్కొంది.ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరించారు. డ్రైవింగ్ సమయంలో కంటి సమస్యలు ప్రమాదాలకు ఎలా దారి తీస్తాయో అనే అంశంపై అవగాహన కల్పించారు. కంటి చూపు లోపాలు, రాత్రి సమయంలో చూపు సమస్యలు, హైబీమ్ లైట్ల ప్రభావం, వృద్ధ డ్రైవర్లలో కనిపించే కంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే కాకుండా, డ్రైవర్ శారీరక ఆరోగ్యం ముఖ్యంగా కంటి ఆరోగ్యం మీద కూడా ఆధారపడి

డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం అవగాహన కార్యక్రమమాన్ని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ పోలీసులు, వాసన్ వైద్యులు

ఉంటుందన్నారు. ప్రతి డ్రైవర్ నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, డ్రైవర్లు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వాసన్ ఐ కేర్ సేవలు అందించగా గోపాలపురం ట్రాఫిక్ ఏఎస్ఐలు వాల్మీకి రాంబాబు, జాన్ బాబు కానిస్టేబుల్ స్వరూప తో పాటు డాక్టర్లు ఆశిష్, నేహా జైన్ ఆది, సురభి వాసన్ బృందం పాల్గొన్నారు.

అక్రమ వలసదారులు రోహింగ్యాల వల్ల భద్రతాపర సమస్యలు

24న జరిగే ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలి
బాలాపూర్ అఖిల పక్ష నాయకుల పిలుపు

సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త: బర్మా (మయన్మార్) దేశం నుండి అక్రమంగా మన దేశంలోకి చొరబడి బాలాపూర్ పరిసరాల్లో శరణార్థులుగా ఉంటున్న రోహింగ్యాల వల్ల ఇక్కడి పౌర సమాజానికి భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతున్నాయని స్థానిక అఖిల పక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సదరు రోహింగ్యాలనందరినీ తిరిగి వారి దేశాలకు వెనక్కి పంపాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. రోహింగ్యాల వల్ల కలుగుతున్న ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 24వ తేదీ శనివారం గణేష్ సేన ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో బాలాపూర్ అఖిల పక్ష నేతల సౌజన్యంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ధర్మ రక్షణ సభను రాజకీయాలకతీతంగా అందరూ విజయవంతం చేయాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం బాలాపూర్‌లోని పురాతన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామానికి చెందిన అఖిల పక్ష నేతలు తమ వాణిని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ వలసదారులైన రోహింగ్యాలు చాలా సంవత్సరాల నుండి బాలాపూర్ సమీపంలో నివసిస్తుండడం వల్ల చాలా సమస్యలు కలుగుతున్నాయని అన్నారు. గడచిన కొన్నేళ్ళల్లో పలు నేరాలు, హత్యలతో కూడా వారికి సంబంధం ఉందని వారు

సమావేశంలో పాల్గొన్న కొలన్ శంకర్‌రెడ్డి, చిగిరింత నర్సింహారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి పెంటారెడ్డి, గుండోజు రఘునందనాచారి తదితరులు

ఆందోళన వ్యక్తం చేశారు. రోహింగ్యాలు అక్రమంగా ఆధార్‌కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర కార్డులు తీసుకోవడం ప్రమాదకర అంశమైందని వారు పేర్కొన్నారు. వారి వల్ల హిందువులకే కాకుండా బాలాపూర్ పరిసరాల ముస్లింలకు కూడా ఇబ్బందులు ఉన్నాయని వారు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రోహింగ్యాల ద్వారా కలుగుతున్న సమస్యలను కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే విధంగా కలిసి కట్టుగా పోరాటం చేయాలని వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ అఖిలపక్ష నేతలు కొలన్ శంకర్‌రెడ్డి, చిగిరింత నర్సింహారెడ్డి, సింగిరెడ్డి పెంటారెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, గుండోజు రఘునందనచారి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌నింగని జంగయ్య, నవారు శ్రీనివాస్‌రెడ్డి, బొర్ర రవికుమార్, మేకల సంజీవ, గిరికట్టి కృష్ణంరాజుగౌడ్, కొంతం ప్రకాశ్‌రెడ్డి, టేకుల శశిధర్‌రెడ్డి, కోటగిరి మురళి, కళ్లెం లక్ష్మారెడ్డి, ఇక్కె శ్రీనివాస్, దొడ్డి శ్రీశైలం, మహిపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగించాలి : బన్నాల గీత

పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగించాలని కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త : ఉప్పల్ పెద్ద చెరువులో గుర్రపు డెక్కని తొలగించాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సోమవారం జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉప్పల్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క కారణంగా దోమల బెడద తీవ్రంగా ఉందని, ఎంటమాలజీ అధికారులు స్పందించి పాగింగ్ చేపట్టాలని కోరారు. గత సెప్టెంబరు నుంచి ఎంటమాలజీ విభాగం కనిపించడం లేదన్నారు.గతంలో యాంటీ లార్వా కార్యక్రమాలు చేపట్టేవారని, విపరీతమైన దోమల బెడద ఉందని, ప్రజలు వీధులలో నిలబడే పరిస్థితి లేదన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నేతలు ఎదుల కొండల్ రెడ్డి, కొక్కండ జగన్, ఎం. శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్ ,ఎండి షఫీ, ఎండి హనీఫ్, శ్యాం, బాలు, సకినాల చందు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ : జెడ్‌సి

ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త : ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరించి ఆర్టీసీ బస్సులతో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పేర్కొన్నారు.సోమవారం మల్కాజిగిరి ట్రాఫిక్ డిసిపి -2 వి.శ్రీనివాసులు, అడిషనల్ డిసిపి శ్రీనివాస్ కుమార్, సిఐ నాగరాజు, మల్లేష్, ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఎసిపి నాగిరెడ్డి, సిపి తదితరులతో కలిసి ఉప్పల్ చౌరస్తాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉప్పల్ చౌరస్తాలోని ఆర్టీసి బస్టాండ్‌ను నల్ల చెరువు వద్దకు తరలించాలని ఆర్టీసి అధికారులకు సూచించారు. చౌరస్తాలో బస్సులు పార్కింగ్ చేయడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, బస్సులను దూర ప్రాంతంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ఉప్పల్ చౌరస్తా నుంచి లిటిల్ ఫ్లవర్ కళాశాల, కేంద్రీయ విద్యాలయం, నాగోల్ రహదారిలో పర్యటించి పలు సూచనలు చేశారు. బస్టాండ్‌లో ఉన్న పుట్‌పాత్ డబ్బాలు తొలగించాలని, లిటిల్ ఫ్లవర్ కళాశాల ప్రహరిగోడ సెట్ బ్యాక్ లేకుండా ఉందని, 20 అడుగులు వెనక్కి జరిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఇడి రాజశేఖర్, డిప్యూటి ఆర్ఎం పవిత్ర, శ్రీనివాస్, ఉప్పల్ డిఎం శ్రీనివాస్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు : రజిత పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ శ్రీశ్రీనగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త : నగర శివారు ప్రాంతాల్లో అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం. పరమేశ్వర్‌రెడ్డితో కలిసి శ్రీశ్రీనగర్‌కాలనీ, మల్లికార్జుననగర్ కాలనీలలో పర్యటించారు. శివారు కాలనీలను అభివృద్ధి చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి గ్రేటర్‌లో విలీనం చేశారని పేర్కొన్నారు. ఉప్పల్ తరహాలో ఇదే డివిజన్‌లో విలీనం చేసిన కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు, ఇతర మౌళిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిఇ వెన్నెల గౌడ్, ఎఇ రాజ్ కుమార్, కాలనీ నేతలు సల్ల ప్రభాకర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, సత్తి రెడ్డి, లోకేష్, రంగా రెడ్డి, నగేష్, సత్తిరెడ్డి, ,గల్లయ్య, ఓబుల్ రెడ్డి. వెంక టరెడ్డి, రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాధవరాయి, బసిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లెలగూడలో ధర్మ రక్షణ సభ కరపత్రాల ఆవిష్కరణ

సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలె భాస్కర్, అందెల శ్రీరాములు యాదవ్, బొక్క నర్సింహారెడ్డి తదితరులు

సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త: బాలాపూర్‌లో ఈ నెల 24వ తేదీన జరిగే ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, మీర్‌పేట్ కార్పొరేషన్ అఖిల పక్ష నేతలు కోరారు. సోమవారం జిల్లెల గూడలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ ప్రాం గణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు సభకు సంబం ధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ వలసదారులైన రోహింగ్యాలను వెనక్కి పంపడానికి చేపట్టిన ఈ ఉద్యమంలో రాజకీ యాలతకతీంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెల పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలె భాస్కర్, అందెల శ్రీరాములు యాదవ్, బొక్క నర్సింహారెడ్డి, కళ్లెం రాజేందర్‌రెడ్డి, సంజయ్ ఘనాటే, కోడూరు సోమేశ్వర్, భీమ్‌రాజ్, కళ్లెం రాజేందర్‌రెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, పను నూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్, పెండ్యాల నర్సింహ, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, ద్యాసాని తిరుపతిరెడ్డి, చవ్వ శ్రవణ్, ఇంద్రావత్ రవినాయక్, సప్పిడి జంగారెడ్డి, రాత్లావత్ నీలా రవినాయక్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, రవిగౌడ్, యాదగిరి యాదవ్, సిద్దాల శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

-డిప్యూటీ కమిషనర్ ఇంకేషాఫ్ అలీ

ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ ఇంకేషాఫ్ అలీ, చిత్రంలో అసిస్టెంట్ కమిషనర్ సంజయ్ తదితరులు

మలక్ పేట, జనవరి 19, ప్రభాతవార్త:
ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమమని మలక్ పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ ఇంకేషాఫ్ అలీ పేర్కొన్నారు. మలక్ పేట బిఎల్క్స్ లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఇంకేషాఫ్ అలీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఇంకేషాఫ్ అలీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి రెండు ఫిర్యాదు రావడం జరిగిందని వివరించారు.కార్యక్రమంలో మేనేజర్ సయ్యద్ షాబుద్దిన్, అసిస్టెంట్ కమిషనర్లు సంజయ్, మురళి మోహన్, శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ ఏసిపి ముంతాజ్ బేగంతదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్

వనస్థలిపురం జనవరి.19.ప్రభాతవార్త
బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో రూ.22 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్ పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత పరిమాణాలు పాటించడం లేదని, కాంట్రాక్టర్ రోడ్డు క్యూరింగ్ సరిగా చేయడం లేదని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో కార్పొరేటర్ అట్టి రోడ్లను పరిశీలించి రోడ్డు క్యూరింగ్ సరిగా చేయాలని, కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, నీళ్ల ఈశ్వరయ్య గౌడ్, ప్రకాశ్, ఉపేందర్, చందు, దుర్గాప్రసాద్ మరియు తదితరులు ఉన్నారు.

శంకేశ్వర్ బజార్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ శంకేశ్వర్ బజార్‌లో రూ.7.34లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమర్నాథ్ రెడ్డి, కాలనీవాసులు మోసెస్, గోపినాథ్, నాగేందర్ రెడ్డి, వీరభద్రారావు, రవి, గోపాల్‌చారి, రంగరాజు పాల్గొన్నారు.

ఆటో బందులో ఐఎన్‌టియుసి పాల్గొనడం లేదు

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి, శ్రవణ్ కుమార్ గుప్తా

సైదాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: గుర్తింపు లేని కొన్ని అసోసియేషన్లు తమ స్వప్రయోజనాల కోసం మంగళవారం తలపెట్టిన ఆటో బందుకు ఐఎన్‌టియుసికి ఎలాంటి సంబంధం లేదని రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్తాలు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయడమే లక్ష్యంగా తెరవెనుక బిఆర్ఎస్ ఉండి ప్రైవేటు ఫైనాన్సర్స్ అండతో మంగళవారం బందును నిర్వహిస్తున్నారని, ఈ బందులో ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు ఎవరు పాల్గొనడం లేదని వారు స్పష్టం చేశారు.

నాచారం డివిజన్ ఇంజనీరింగ్ అభివృద్ధి పనులపై కార్పొరేటర్ సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జనవరి 19 ప్రభాతవార్త :
నాచారం డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయమ